# విద్యార్థుల సమగ్ర వికాసానికే బ్రేక్‌ఫాస్ట్

- నకిరేకల్‌లో అల్పాహారం పంపిణీ ప్రారంభంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- నల్లగొండ, చండూరులలో ప్రారంభించిన ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, కూసకుంట్ల ప్రభాకర్‌రెడ్డి
- పాల్గొన్న కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్



నల్లగొండ పద్మానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అల్పాహారం తింటున్న విద్యార్థులు

నకిరేకల్, అక్టోబర్ 6 : విద్యార్థుల సమగ్ర వికాసానికే రాష్ట్ర ప్రభుత్వం సీఎం బ్రేక్ ఫాస్ట్‌కు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ పట్టణంలోని ప్రాథమిక పాఠశాల(బాలికల)లో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అడిషనల్ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థులకు గోధుమరవ్వ ఉప్మాను వడ్డించారు. అనంతరం చిన్నారులతో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భ్రుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే చిన్నారుల్లో తలెత్తే పౌష్టికాహార లోపానికి చెక్ పెట్టాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం సీఎం బ్రేక్ ఫాస్ట్ పేరుతో పథకాన్ని రూపొందించిందన్నారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ మాద ధనలక్ష్మినగేశ్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ బాలాజీ, ఎంఈఓ మేక నాగయ్య, హెచ్‌ఎం శ్రీనివాస్, కడారి అనితారెడ్డి, బీఆర్‌ఎస్ మండల, పట్టణాధ్యక్షులు నవీన్‌రావు, సైదిరెడ్డి, నాయకులు పెండెం సదానందం, సోమయాదగిరి, గుర్రం గణేశ్, కేశవరాజు, ఓగోడు, నడిగూడెం సర్పంచులు అబ్బగోని విజయలక్ష్మిశ్రీనివాస్, మాద నాగరాజుగౌడ్, ఎంపీడీఓ ఆండాలు, ఎంపీఓ నాగలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు వరం..అల్పాహార పథకం :ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చండూరు : పేద విద్యార్థులకు ముఖ్యమంత్రి అల్పాహార పథకం వరమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని బంగారిగడ్డ జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు అల్పాహారం అందించాలనే గొప్ప మనసుతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, బంగారిగడ్డ సర్పంచ్ పల్లె వెంకటేశం గౌడ్, ఎంపీటీసీ పల్లె వెంకన్న గౌడ్, జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఎంఈఓ గురువారావు, ఎంపీడీఓ యాకూబ్ నాయక్, కో ఆప్షన్ సభ్యుడు ముజ్జు, నెర్మట సర్పంచ్ నందికొండ నర్సిరెడ్డి, ఇడికూడ సర్పంచ్ నల్ల లింగయ్య యాదవ్ పాల్గొన్నారు.

## కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో వసతులు : ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

రామగిరి: స్వరాష్ట్రంలో విద్యకు ప్రాధాన్యత కల్పిస్తూ సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దుతూ మౌలిక వసతులు కల్పిస్తున్నారని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. నల్లగొండలోని పద్మానగర్‌లోని మిర్యాల కమలమ్మ వెంకటేశం మెమోరియల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పాఠశాలలో శుక్రవారం సీఎం అల్పాహార పథకానికి కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ కలిసి ప్రారంభించారు. స్వయంగా విద్యార్థులకు తొలిరోజు నాస్త (ఉప్మా, పల్లి చట్నీ) వడ్డించి వారితో కలిసి భుజించారు. పిల్లలతో సరదాగా మాట్లాడి వారిలోని సంకల్పాన్ని తెలుసుకుని అభినందించారు. అనంతరం నవ్వా దమనేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మన ఊరు-మన బడి పథకంతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించడంతోపాటు అందంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. దసరా సెలవుల తర్వాత రెగ్యులర్‌గా ఉదయం విద్యార్థులకు ఆల్పాహారం అందజేయనున్నట్లు చెప్పారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కమిషనర్ రమణాచారి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, వైస్ చైర్మన్ రమేశ్‌గౌడ్, ఎంఈఓ అరుంధతి పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామరక్ష

- కంచర్ల భూపాల్‌రెడ్డి
- నల్లగొండ, తిప్పర్తి మండలాల్లో గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్, బతుకమ్మ చీరెలు ,స్పోర్ట్స్ కిట్ల అందజేత



నల్లగొండ : గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ అందిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నీలగిరి, అక్టోబర్ 6: సీఎం కేసీఆర్ పాలన రాష్ట్రానికి శ్రీరామరక్ష అని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. పట్టణంలోని లక్ష్మిగార్డెన్స్‌లో గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్, బతుకమ్మ చీరెలు, స్పోర్ట్స్ కిట్లు లబ్ధిదారులకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మున్సిఫల్ చైర్మన్ మందడి సైదిరెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అవిర్భావం తరువాత సీఎం కేసీఆ నిరుపేదలకు కావాల్సిన వాటిని సంక్షేమ పథకాల రూపంలో అందజేస్తుండడంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉంటూ పండుగలు చేసుకుంటున్నారని అన్నారు.తెలంగాణ ఆడబిడ్డలకు దసరా, బతుకమ్మ పండుగ సందర్భంగా చీరెలు అందిస్తున్నదన్నారు. గ్రామీణ ప్రాంతంలో యువకులు క్రీడాల్లో రాణించేలా ప్రభుత్వం క్రీడా మైదానాలను ఏర్పాటు చేసి స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేస్తున్నదన్నారు. విపక్షాలు ఎన్ని జిమ్మిక్కులు చేసిన మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ రమణాచారి, కౌన్సిలర్లు ఇబ్రహీం, అభిమన్యు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి సందినేని జనార్దన్‌రావు, మారగోని గణేశ్, ఉట్కూరి వెంకట్‌రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్, గోగుల శ్రీనివాస్, మున్సిపల్ అదనపు కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, బీఆర్‌ఎస్ నాయకులు నిమ్మనగోటి, కొంగల సతీశ్, కందికట్ల యాదగిరి, యాదమ్మ, రజిత, కృష్ణవేణి, ప్రసన్న ఉన్నారు.

## విద్యుద్దీకరణ పనులు ప్రారంభం

నల్లగొండ 3వ వార్డుపరిధిలోని ఎఫ్‌సీఐ హమాలీ కాలనీలో రూ.32 లక్షలతో చేపట్టిన విద్యుద్ధీకరణను మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డితో కలిసి ప్రారంభించారు.కార్యక్రమంలో కౌన్సిలర్ పేర్ల జానయ్య, సీపీఎం నాయకులు సయ్యద్ హాశం, ఎండీ సలీం, మాజీ జడ్పీటీసీ పాలకూరి యాదయ్య పాల్గొన్నారు.

## తిప్పర్తిలో..

తిప్పర్తి : మండలకేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం గృహలక్ష్మి, బతుకమ్మ చీరెలు, స్పోర్ట్స్ కిట్లు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ దశలవారీగా గృహలక్ష్మి పథకం వర్తించనుందన్నారు. వ్యవసాయం రంగం దేశంలో ప్రథమ స్థానంలో ఉందని, నిరంతర విద్యుత్, నీటి వనరులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రైతులకు పెట్టుబడి సాయం అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కా ర్యక్రమంలో ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి, రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ ముత్తినేని శ్యాంసుందర్, డిప్యూటీ సీఈఓ కాంతమ్మ, ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు రొట్టెల రమేశ్, సిరిగిరి పద్మావెంకట్‌రెడ్డి, ముత్తినేని శ్రీదేవి, సర్పంచులు ఎంపీటీసీలు, సహకార బ్యాంకు వైస్ చైర్మన్ కందుల రేణుకాలక్ష్మయ్య, ప్రధానకార్యదర్శి నాగేశ్వర్‌రావు, ఎంపీఓ నర్సింహస్వామి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చేప పిల్లల విడుదల

నల్లగొండ రూరల్ : మండలంలోని దోమలపల్లి చెరువులో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఫిషరిస్ జిల్లా అధికారి వెంకటయ్యతో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లగొండ మండలంలో 35-40 ఎంఎం సైజులో62 చెరువులలో 15.89 లక్షల చేప పిల్లలు, 80-100 ఎంఎం గల సైజులో మూడు చెరువులలో 16.40 లక్షలు పెద్ద చేప పిల్లలు వదులుతున్నట్లు తెలిపారు. మండలంలో మొత్తం 62 చెరువుల్లో 33 లక్షల చేప పిల్లలను వదులుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి, సర్పంచ్ ఉపేంద్రచారి, ఎంపీటీసీ మల్లేశ్‌గౌడ్, నాయకులు గాదె రాంరెడ్డి, తవిట కృష్ణ, అమృతారెడ్డి, మామిండ్ల సైదులు, స్వామి, బడుపుల శంకర్, నగేశ్, బొల్లేపల్లి శంకర్, రాంబాబు పాల్గొన్నారు.

## ఎన్‌జీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉపేందర్ బాధ్యతలు



కళాశాల ప్రిన్సిపాల్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్‌శ్యాం, అధ్యాపకులు

రామగిరి, అక్టోబర్ 6: నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల(ఎన్‌జీ) అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ సముద్రాల ఉపేందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కొత్త ప్రిన్సిపాల్‌కు ప్రస్తుత ఎఫ్‌ఏసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్‌శ్యాం, ఆ కళాశాల అధ్యాపకులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఇప్పటి వరకు ప్రిన్సిపాల్ వ్యవహరించిన డాక్టర్ ఘన్‌శ్యాం ఉపేందర్‌కు బాధ్యతలు అప్పగించారు. కాగా ఉపేందర్ గతంలో ఎన్‌జీ కళాశాలలో గణిత శాస్త్ర అధ్యాపకుడిగా 2013 నుంచి 2019 లో పనిచేశారు. ప్రస్తుతం తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంగారెడ్డిలో గణిత అధ్యాపకుడిగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. స్వాగతం పలికిన వారిలో కళాశాల సూపరింటెండెంట్ కోటేశ్వర్‌రావు, అధ్యాపకులు మునీరొద్దీన్, అంతటి శ్రీనివాస్, చంద్రశేఖర్, గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ ఎ.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## నల్లగొండలో ఫ్లాగ్ మార్చ్

నీలగిరి, అక్టోబర్ 6 : ఎన్నికల నేపథ్యంలో ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ పాతబస్తీలో ఆర్‌ఏఎఫ్ బృందాలు (ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్)తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ సత్యనారాయణ ఆర్‌ఏఎఫ్ డిప్యూటీ కమాం డెంట్ టీపీ భాఘెల్, ఇన్‌స్పెక్టర్ అమర్‌కుమార్ శర్మ, ఎస్‌ఐలు శంకర్ పాల్గొన్నారు.



ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న సిబ్బంది



**WANTED TRAINED TEACHERS**

1) To take IIT & NEET Foundation/Olympiad classes from class VI to X in Mathematics, Physics, Chemistry, and Biology.
**Remuneration :** Best in industry.
2) Trained Pre Primary, Primary & High School teachers for **Hindi, Telugu, Science, Social Studies, English, Art & Craft, and P.E.T.(Primary)**
3) **Dance and Vocal Music.**

Apply on or before **14th October, 2023** in person with Hand written application, mobile Number with latest Passport size Photograph along with all the Photostat copies of testimonials.
**Mode of Selection:** Written Test, Demo Class and Interview.

**Correspondent :**
**THE NALGONDA PUBLIC SCHOOL**
(Affiliated to CBSE, New Delhi)
# 6-2-907, Meerbagh Colony, Hyderabad Road, Nalgonda (T.S.)-508001.
Phone No. 08682 - 224784, Mobile No. 8309824107
Email: tnpsdes@gmail.com





తెలంగాణ ప్రభుత్వం - దేవాదాయ ధర్మాదాయ శాఖ
**శ్రీ వారిజాల వేణుగోపాల స్వా దేవస్థానము**
గోపలాయిపల్లి, మం॥నార్కట్‌పల్లి-508254, జిల్లా నల్లగొండ. (టి.యస్)

శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానము, గోపలాయిపల్లి గ్రామం, నార్కెట్‌పల్లి మండలం నల్లగొండ జిల్లా. రూల్ 46 ఆఫ్ జి.ఓ.యం.యస్.నెం.888, రెవెన్యూ (దేవాదాయ శాఖ-1) శాఖ, తేది:08-12-2000 రీడ్ విత్ జి.ఓ.యం.యస్. నెం.261 రెవెన్యూ (దేవాదాయ శాఖ-1) శాఖ, తేది.20-05-2002 & జి.ఓ.ఆర్.టినెం.121, తేది:09.03.2018ను అనుసరించి.

**నోటిఫికేషన్ నెం.16/యస్.వి.వి.జి.యస్.డి/2023, తేది:30-09-2023**

శ్రీయుత కమీషనర్, దేవాదాయ-దర్మాదాయ శాఖ, తెలంగాణ రాష్ట్రము, హైదరాబాద్ గారి ఉత్తర్వులు ఆర్.సి.నెం.బి2/6205/2018-70, తేది:06-09-2018ను అనుసరించి శ్రీ ఎరిజాల వేణుగోపాల స్వామి దేవస్థానము. గోపలాయిపల్లి గ్రామం, నార్కెట్‌పల్లి మండలం, నల్లగొండ జిల్లా నందు పనిచేయుటకు అర్హులైన హిందూ మతస్తులు, హిందూ ధర్మానికి నిబద్ధత ఉన్న అభ్యర్థుల నుండి అర్చక మరియు పరిచారికగా నియామకం కొరకు దరఖాస్తులను ఆహ్వానించడమైనది.

| క్ర.సం | పోస్టు | ఖాళీల సంఖ్య | అర్హత | వయస్సు |
|---|---|---|---|---|
| 01 | అర్చక | 01 | 1)కమీషనర్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ తెలంగాణ రాష్ట్రము, హైదరాబాద్ గారు నిర్వహించిన అర్చక ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణుడై ఉండవలెను. 2) ఉత్సవములు, పూజలకు, నిత్యకైంకర్యములలో మంత్రములను, శ్లోకములను స్పష్టంగా, దోషరహితముగా వల్లించు సామర్థ్యం కలిగి ఉండాలి. 3) పాంచరాత్ర ఆగమ పూజా విధానం తెలిసి ఉండవలెను. | ఈ నోటిఫికేషన్ నాటికి పద్దెనిమిది (18) సంవత్సరాల వయస్సు నిండి నలబై నాలుగు (44) సంవత్సరాలు నిండకూడని వారై ఉండవలెను. |
| 02 | పరిచారిక | 01 | వైష్ణవ సాంప్రదాయ అభ్యర్థులు | ఈ నోటిఫికేషన్ నాటికి పద్దెనిమిది (18) సంవత్సరాల వయస్సు నిండి నలబై నాలుగు (44) సంవత్సరాలు నిండకూడని వారై ఉండవలెను. |

దరఖాస్తుదారులు పూర్తిచేసిన దరఖాస్తులను శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానము వారి కార్యాలయము. గోపలాయిపల్లి గ్రామం, నార్కెట్‌పల్లి మండలం, నల్లగొండ జిల్లాకు తేది:21-10-2023లోగా చేరేలా పంపాలి.

గమనిక: దరఖాస్తుదారులు ఫారములు శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానము వారి కార్యాలయము, గోపలాయిపల్లి గ్రామం, నార్కెట్‌పల్లి మండలం, నల్లగొండ జిల్లా నుండి తీసుకొనగలరు.

**దరఖాస్తుదారులు ఈ క్రింది అంశాలలో సర్టిఫికేట్స్ కలిగియుండాలి.**

1. పై అర్హతలతో పాటు మంచి నడవడి, ప్రవర్తన కలిగి ఉండాలని, అంగవైకల్యం కలిగియుండకూడదు. అంటు వ్యాధులతో బాధపడుచూ ఉండరాదు. అలాగే సప్త వ్యసనములకు బానిసై ఉండకూడదు. సప్త వ్యసనములు అనగా జూదం ఆడుట, మరియు అసూయ కలిగి ఉండుట.
2. దరఖాస్తుదారుడు పైన పొందుపరిచిన సర్టిఫికెట్లు వయస్సు ధృవీకరణకు సంబంధించిన సర్టిఫికేట్లు (02) పాస్‌పోర్టు సైజు ఫోటోలు జతపర్చిపూర్తి చేసిన దరఖాస్తులు శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానము వారి కార్యాలయము, గోపలాయిపల్లి గ్రామం, నార్కెట్‌పల్లి మండలం, నల్లగొండ జిల్లానకుతేది:21-10-2023లోగా చేరేలా పంపాలి.
3. గడువు తేది తరువాత వచ్చిన దరఖాస్తులు పరిగణలోనికి తీసుకొనబడవు.
4. కవర్‌పై దరఖాస్తుదారు చిరునామా, (ఫోన్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐ.డి. కలిగియున్న పక్షంలో అట్టి వివరములను) తప్పనిసరిగా పొందుపర్చవలెను.
5. అసంపూర్ణ మరియు గడువు తేది. తరువాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు.
6. పాలనారీత్యా సెలక్షన్లు వాయిదా వేయుటకు లేదా రద్దు పరుచుటకు సదరు దేవస్థానము మేనేజ్‌మెంట్ వారికి సర్వ అధికారములు కలవు.

సం/- చైర్మన్, ఫౌండర్ ట్రస్టీ
శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానము
గ్రా॥గోపలాయిపల్లి, మం॥నార్కట్‌పల్లి,
నల్లగొండ జిల్లా- 272500

సం/- మేనేజర్,
శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానము
గ్రా॥గోపలాయిపల్లి, మం॥నార్కట్‌పల్లి, నల్లగొండ జిల్లా